క్లుప్తంగా

అమరజీవికి ఘన నివాళి



ఏకే యూనివర్సిటీలో అమరజీవికి నివాళులర్పిస్తున్న రిజిస్ట్రార్, ప్రొఫెసర్లు

ఒంగోలు సెంట్రల్: ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం ఆదర్శనీయమని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, రిజిస్ట్రార్ డాక్టర్ హరిబాబు అన్నారు. స్థానిక ఏకే విశ్వవిద్యాలయంలో శనివారం అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మల మణి, ప్రొఫెసర్ సోమశేఖర్, తదితరులు పాల్గొని నివాళులర్పించారు. అమరజీవి జీవిత చరిత్రను వివరించి ఆయన సేవలను కొనియాడారు.

జెడ్పీ హైస్కూల్‌కు మౌలిక సదుపాయాలు

చీమకుర్తి: మండలంలోని నాయుడుపాలెం జిల్లాపరిషత్ హైస్కూల్‌కు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు శనివారం రామతీర్థంలోని ఏపీ మిడ్‌వెస్ట్ గ్రానైట్ యజమానులు వస్తువులు అందించారు. రూ.5 లక్షల విలువైన వాటర్ ప్లాంట్, కుర్చీలు, టేబుల్స్, సీలింగ్ ఫ్యాన్‌లు, ఇన్వర్టర్ బ్యాటరీలు అందించారు. ఏపీ మిడ్‌వెస్ట్ గ్రానైట్ క్వారీ నిర్వాహకులు రామచంద్రారెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, హైస్కూలు ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, టీ ఏసుదాస్ పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతతో మరింత వృద్ధి



ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్న ఎల్‌డీఎం, ఇతర అధికారులు

ఒంగోలు సెంట్రల్: ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉంటే కుటుంబాలు మరింత అభివృద్ధి చెందుతాయని బ్యాంకు ఎల్‌డీఎం అబ్దుల్ రహీమ్ అన్నారు. రూడ్ సెట్ శిక్షణ కేంద్రంలో ఆర్‌బీఐ సహకారంతో శనివారం పొదుపు సంఘ మహిళలతో సమావేశం నిర్వహించారు. బ్యాంకు సేవలు, సోషల్ సెక్యూరిటీ నిమిత్తం అకౌంట్‌ను సక్రమంగా మెయింటెన్ చేయడం, బ్యాంకులో ఉన్న ఇన్సూరెన్స్ పథకాల గురించి వివరించారు. డీఆర్‌డీఏ పీడీ వసుంధర, రూట్ సెట్ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, ట్రైనర్ సుబ్బారావు, డీపీఎం రామకృష్ణసాయి, నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

పేస్ కాలేజీలో ఘనంగా వార్షికోత్సవం



మాట్లాడుతున్న మద్దిశెట్టి శ్రీధర్

ఒంగోలు: స్థానిక పేస్ ఇంజినీరింగ్ కాలేజీలో 16వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ 2008లో కాలేజీని 240 మందితో ప్రారంభించామని, నేడు 6,500 మంది విద్యార్థులకు విద్యానిలయంగా మారిందని అన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ఉత్తమ అధ్యాపకులకు, పది సంవత్సరాలపాటు సేవలందించిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో చెన్నై హెచ్‌సీఎల్ కంపెనీ హెడ్ స్టార్ ప్రకాష్ రాజశేఖర్, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు, ఏవో ఎం.రమణబాబు, డీన్ ఆఫ్ అకడమిక్స్ డాక్టర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాలతో మెరుగైన సేవలు

● రాజుపాలెంలో పలు ప్రభుత్వ భవనాలను ప్రారంభించిన ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి



రాజుపాలెంలో రైతు భరోసా కేంద్రం భవనాన్ని ప్రారంభిస్తున్న ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

రాజుపాలెం (కొత్తపట్నం): గ్రామాల్లో సచివాలయాలు, ఆర్‌బీకేలు, తదితర ప్రభుత్వ భవనాలు నిర్మించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. కొత్తపట్నం మండలంలోని రాజుపాలెం గ్రామంలో సర్పంచ్ కొండూరి పోలమ్మ ఆధ్వర్యంలో శనివారం పలు ప్రభుత్వ భవనాలను రిబ్బన్ కట్ చేసి బాలినేని ప్రారంభించారు. ముందుగా రూ.25 లక్షలతో పూర్తి చేసిన గ్రామ సచివాలయ భవనాన్ని బాలినేని ప్రారంభించారు. అనంతరం రూ.23.94 లక్షలతో పూర్తిచేసిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్‌ను ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డితో కలిసి ప్రారంభించారు. రూ.20.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని సర్పంచ్ పోలమ్మతో కలిసి ప్రారంభించారు. అనంతరం కొద్దిసేపు కార్యకర్తలతో ఎమ్మెల్యే బాలినేని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ఉప్పుటూరి కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ వాయల మోహన్‌రావు, వజ్జిరెడ్డిపాలెం సర్పంచ్ బద్దేల జాలిరెడ్డి, ఉపసర్పంచ్ లింగంగుంట బుజ్జి, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, మండల అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు అధ్యక్షుడు చంద్రశేఖరరెడ్డి, మార్టూరి చక్రారెడ్డి, అక్కంగారి జాలయ్య, గోవిందు, సంజీవరావు, సుబ్బయ్య, అనిల్‌కుమార్‌రెడ్డి, బాలాజీ, రామకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, పీఆర్ ఏఈ శేషగిరిరావు, వ్యవసాయ శాఖ ఏవో మోహన్‌రెడ్డి, వీపీఏ మృదులత, పంచాయతీ కార్యదర్శి బాలాజీ, హెల్త్ సూపర్‌వైజర్ తంబి పద్మ, ఎంఎల్‌హెచ్‌పీ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, మేయర్ గంగాడ సుజాత

చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలినేని

● 62 మందికి రూ.57.40 లక్షల విలువైన చెక్కులు అందజేత

ఒంగోలు: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 62 మందికి మంజూరైన రూ.57.40 లక్షల విలువైన చెక్కులను ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి శనివారం ఉదయం స్థానిక తన నివాసంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామంది ముందుగా వైద్యం చేయించుకుని సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుంటున్నారన్నారు. ఈ వ్యాధులలో అత్యధిక భాగం వైఎస్సార్ ఆరోగ్యశ్రీలో ఉన్నవే అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేయించుకోకుండా సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుంటున్నారన్నారు. ఎవరికైనా ఏదైనా సమస్య ఉంటే తప్పకుండా ఆదుకునేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రభుత్వ పరంగా సీఎంతో సైతం మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. మనమంతా ఒక్కటే అని పేర్కొంటూ విడుదలైన నిధులను జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. చెక్కులు అందుకున్న వారు బాలినేనికి కృతజ్ఞతలు తెలిపారు.

ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్‌కు సహకారం



కార్యక్రమంలో మాట్లాడుతున్న బాలినేని ప్రణీత్‌రెడ్డి

● వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి

ఒంగోలు: ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ భవనానికి స్థలం మంజూరు చేయడంతో పాటు భవనం నిర్మించుకునేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని వైఎస్సార్ సీపీ యువనాయకుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి అన్నారు. ఒంగోలు ఫొటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ చేసిన విజ్ఞప్తి మేరకు స్థానిక పాత రిమ్స్‌లోని రూమ్ నంబర్ 46ను అసోసియేషన్ కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు కేటాయించారు. సంబంధిత భవనంలో కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించుకోగా, ముఖ్యఅతిథిగా బాలినేని ప్రణీత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, రాబోయే ఎన్నికల్లో వాసన్న మీ అందరి ప్రేమతో విజయం సాధించి మంత్రిగా బాధ్యతలు చేపడతారని అన్నారు. అనంతరం కొద్దిరోజుల్లోనే మీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. ప్రస్తుత రూముకు అవసరమైన మరమ్మతులు చేయించుకునేందుకు తన వంతుగా ఆర్థికసాయాన్ని ప్రణీత్‌రెడ్డి అందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు ఉడపలపాటి హేమంత్‌కుమార్, ఒంగోలు అధ్యక్షుడు ఎస్.బ్రహ్మారెడ్డి, కార్యదర్శి సురేష్, లక్ష్మయ్య, రాఘవ, శ్రీనివాసరెడ్డి, రామచంద్రరావు, రమణ, బుజ్జి, కందికట్టు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

క్విస్ కాలేజీలో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

ఒంగోలు సెంట్రల్: స్థానిక క్విస్ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో క్విస్ రోటాక్ట్ క్లబ్, ఎన్ఎస్ఎస్ యూనిట్, రిమ్స్ సహకారంతో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదానం చేయడం ద్వారా అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడవచ్చని వక్తలు తెలిపారు. కాలేజీ చైర్మన్ డాక్టర్ ఎన్ఎస్ కళ్యాణ చక్రవర్తి, ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీ హనుమంతరావు, వైస్ చైర్మన్ ఎస్.గాయిత్రి తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో 60 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత



విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందిస్తున్న హెచ్‌ఎం శ్రీదేవి, కోటేశ్వరరావు

కొత్తపట్నం: స్థానిక బొమ్మిశెట్టి సీతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గణిత ఉపాధ్యాయుడు సీహెచ్ కోటేశ్వరరావు సొంత నిధులతో శనివారం పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ప్యాడ్‌లు, పెన్నులు, లాంగ్ స్కేల్స్, పెన్సిళ్లు మొదలగు వాటిని అందించారు. హెచ్‌ఎం ఎం.శ్రీదేవి, ఉపాధ్యాయుడు పర్రే వెంకట్రావు, ధనలక్ష్మి, సుజాత, సంధ్యారాణి, కృష్ణయ్య, పాఠశాల సెక్రటరీ హరిబాబు, కృష్ణమూర్తి, నాగమల్లేశ్వరావు, శేషగిరి, మధు, సుబ్రహ్మణ్యం, సుబ్బారెడ్డి, చంద్రశేఖర్, జిలాని, రాజ్యలక్ష్మి, షకీలా, రజనీకుమారి, పద్మశ్రీ, ఫయాజ్, సాయికిషోర్, భానుప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొని కోటేశ్వరరావును అభినందించారు.

కమ్యూనిటీ హాలుకు బాలినేని శంకుస్థాపన



శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలినేని

ఒంగోలు: స్థానిక 50వ డివిజన్‌లోని జయప్రకాష్‌కాలనీలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి శనివారం ఉదయం శంకుస్థాపన చేశారు. కాలనీలో కమ్యూనిటీ హాలు లేకపోవడంతో ఇబ్బందిగా ఉందని భావించి రామయ్య పేరుమీద ఉన్న స్థలంలో రామయ్య కుటుంబీకుల అంగీకారంతో కమ్యూనిటీ హాలు కట్టుకోవాలని నిర్ణయించారు. బాలినేని శంకుస్థాపన చేసిన అనంతరం నిర్మాణానికి తమ ఫౌండేషన్ తరఫున ఆర్థిక సాయం అందిస్తానని జగనన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వారా వీర్రాజు తెలిపారు.

బాలినేని శచీదేవి ఇంటింటి ప్రచారం



46వ డివిజన్‌లో పర్యటిస్తున్న బాలినేని శచీదేవి

ఒంగోలు: స్థానిక 46వ డివిజన్‌లో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి బాలినేని శచీదేవి, వారి కోడలు శ్రీకావ్య శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఒంగోలు నియోజకవర్గ పరిధిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి జరిగిన లబ్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలున్నాయా..? అని అడిగి తెలుసుకున్నారు. త్వరలో మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వస్తుందని, అన్ని సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. కరోనా సమయంలో వాసన్న చేసిన సేవలు, జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా, నగర అధ్యక్షులు తమ్మినేని మాధవి, చింతగుంట్ల సువర్ణ, బత్తుల మరియమ్మ, తూము పద్మ తదితరులు పాల్గొన్నారు.


శివ నామస్మరణపై ఆధ్యాత్మిక ప్రసంగం

ఒంగోలు మెట్రో: శివ నామస్మరణ కళ్యాణకారకమని, శుభప్రదమని ప్రకాశం జిల్లా రచయితల సంఘ అధ్యక్షుడు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకుడు పొన్నూరు శ్రీనివాసులు అన్నారు. శంకర బాల భక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీగంగా అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి 54వ కళ్యాణ మహోత్సవం 16 రోజుల పండుగ సందర్భంగా శివ నామ వైభవం అనే అంశంపై శనివారం పొన్నూరు శ్రీనివాసులు ప్రసంగించారు. విభూతి ధారణ ఐశ్వర్యానికి సంకేతమని, శివాభిషేకం శాంతి సౌఖ్యదాయకమని, మారేడుదల సమర్పణ మోక్షదాయకమని, శివ కళ్యాణ వీక్షణం శుభప్రదమని అన్నారు. అనంతరం పొన్నూరుని స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు.

పేద కళాకారుడికి ఆర్థికసాయం

ఒంగోలు మెట్రో: పేద కళాకారుడికి శనివారం సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందించారు. ఎన్టీఆర్ వేషాలు వేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్న పేద కళాకారుడికి ప్రముఖ వ్యాపారి మండవ మురళీకృష్ణ సహకారంతో రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆలిండియా కళా రంగం ప్రకాశం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ చల్లా నాగేశ్వరమ్మ పాల్గొన్నారు.

పది పరీక్షలకు 645 మంది విద్యార్థులు



మాట్లాడుతున్న హెచ్‌ఎం శ్రీదేవి

కొత్తపట్నం: సోమవారం నుంచి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు స్థానిక బొమ్మిశెట్టి సీతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 645 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు ఇన్‌చార్జి హెచ్‌ఎం ఎం.శ్రీదేవి తెలిపారు. శనివారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. ఏ బీ అని రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మండలంలోని కొత్తపట్నం హైస్కూల్లో మోటుమాల హైస్కూల్ నుంచి 21 మంది విద్యార్థులు, గమళ్లపాలెం నుంచి 48, ఆలూరు 31, అల్లూరు 37, కొత్తపట్నం 251, కేజీబీవీ నుంచి 37, శ్రీవాణీ విద్యానికేతన్ హైస్కూల్ నుంచి 30 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారన్నారు. అర గంట ముందే పరీక్ష హాలుకు విద్యార్థులు చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా ఈతముక్కల హైస్కూల్ హెచ్‌ఎం చెంచుపున్నయ్య మాట్లాడుతూ తమ స్కూల్ నుంచి 155 మంది రెగ్యులర్ విద్యార్థులు, వల్లూరు గ్రామం జెడ్పీహెచ్ఎస్ నుంచి 35 మంది పరీక్షకు హాజరవుతారన్నారు. ఇప్పటికే విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు.

గ్రంథాలయ సభ్యత్వ నమోదు

ఒంగోలు సెంట్రల్: గ్రంథాలయ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పీవీఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థులు పఠనాశక్తి పెంచుకోవాలని కోరారు. వచ్చే వేసవి సెలవుల్లో సమీపంలోని గ్రంథాలయానికి వెళ్లి పుస్తక పఠనం చేయడం అలవాటు చేసుకోవాలని, తద్వారా విజ్ఞానం పెరుగుతుందని తెలిపారు. 20 మంది విద్యార్థులకు సభ్యత్వ రుసుం చెల్లించారు. విద్యార్థులకు పెన్నులు, పండ్లు బహూకరించారు. విద్యార్థులను ప్రోత్సహించినందుకు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి, ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి దాతకు ధన్యవాదాలు తెలిపారు. నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు, నున్న ఆంజనేయులు, డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, నత్తల శ్రీనివాసులు, డాక్టర్ మొగిలి దేవా, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే గ్రామాల అభివృద్ధి



నందిపాడులో ఆర్‌బీకే భవనాన్ని ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున, నాయకులు

● రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జున



దొడ్డవరంలో ఆర్‌బీకే భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున, నాయకులు

మద్దిపాడు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమైందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి, ఆ పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి మేరుగు నాగార్జున అన్నారు. శుక్రవారం మండలంలోని నందిపాడు, దొడ్డవరం గ్రామాల్లో పలు ప్రభుత్వ భవనాలను ఆయన ప్రారంభించారు. పలు పథకాలకు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగు మాట్లాడుతూ గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కంకణం కట్టుకున్నారన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేశారని తెలిపారు. సచివాలయాల ద్వారా పరిపాలనను గ్రామాలకే తీసుకువచ్చారన్నారు. ఆర్‌బీకేలు ఏర్పాటు చేసి రైతులకు విత్తనాలు మొదలు, పంట అమ్ముకునేంత వరకూ వెన్నుదన్నుగా నిలిచి వారి ఉన్నతికి పాటుపడుతున్న ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమని అన్నారు. ప్రజల మేలు కోరి వారి ఆరోగ్య పరిరక్షణ బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుందని తెలిపారు. అభివృద్ధి అంటే కేవలం సీసీ రోడ్ల నిర్మాణాలతోనే సరిపోదని, భావితరాలకు మంచి భవిష్యత్తును ఇచ్చే విధంగా పిల్లలకు మంచి చదువులకు అవకాశాలు కల్పించాలని అన్నారు. తమ ప్రభుత్వం అదే చేస్తోందని, అటువంటి మంచి ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని మంత్రి అన్నారు. ముందుగా ఆయా గ్రామాల్లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దొడ్డవరం గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను మంత్రి ప్రారంభించారు. మల్లవరం గ్రామంలో మల్లవరం వెంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే రోడ్డు నిర్మాణం, రూ.30 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మల్లవరం వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి, సీనియర్ నాయకులు ఓబులరెడ్డి, మోరబోయిన సంజీవరావు, గట్టినేని అయ్యన్న, పోతినేని శ్రీనివాసరావు, తేళ్ల పుల్లారావు మాజీ ఎంపీపీ నారా విజయలక్ష్మి, ఉన్నం ప్రశీద, గుడ్లపాతల రవి, పూనాటి అప్పారావు, మండవ బాలచంద్రమౌళి, బత్తుల శ్రీనివాసరావు, శ్రీకాంత్, ఉన్నం కామేశ్వరరావు, ఆంజనేయులు, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు నారా సుబ్బారెడ్డి, ఎంపీటీసీ మేరుగు పద్మ, సర్పంచ్ మద్దినేని అరుణ, పలువురు గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పొట్టిశ్రీరాములు త్యాగం మరువలేనిది



వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, మేయర్ గంగాడ సుజాత, కుప్పం ప్రసాద్, తదితరులు

● మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు: అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. పొట్టిశ్రీరాములు జయంతిని పురస్కరించుకొని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో అమరజీవి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, నగర మేయర్ గంగాడ సుజాత, ఆర్యవైశ్య సంఘ నాయకులు వేమూరి గణేష్, మునగా కృష్ణారావు, జయకృష్ణ, తడవర్తి వాసు, కోడూరి సత్యన్నారాయణ, పబ్బిశెట్టి శ్రీనివాసులు, వరదరాజం, దేవతు వినోద్, ఆర్ఎస్ శ్రీనివాసులు, మహిళా విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లీలాకుమారి, గంటా రామానాయుడు పాల్గొన్నారు. అదే విధంగా సీవీఎన్ రీడింగ్ వద్ద అమరజీవి విగ్రహానికి పూలమాలలు వేసి బాలినేని నివాళులర్పించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన



50వ డివిజన్‌లో రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

● మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు టౌన్: 'సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు లాంటివి.. కాంట్రాక్టర్లు, బడా నాయకులు మాత్రమే బాగుపడే అభివృద్ధిని మేం చేయం.. నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా అభివృద్ధి చేయడమే మాకు తెలుసు' అని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. నగర శివారులోని వెంకటేశ్వరకాలనీలో రూ.1.32 కోట్లతో మురుగు కాల్వల నిర్మాణానికి శనివారం బాలినేని శంకుస్థాపన చేశారు. అలాగే రూ.40 లక్షలతో నిర్మించిన రోడ్లు, విశ్వబ్రాహ్మణులు నివసించే ప్రాంతంలో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. మేయర్ గంగాడ సుజాత, 50వ డివిజన్ కార్పొరేటర్ అంబటి ప్రసాద్, మున్సిపల్ ఇంజినీర్లు, డివిజన్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల్లో ముగ్గురి నియామకం

ఒంగోలు: వైఎస్సార్ సీపీ రాష్ట్ర అనుబంధ విభాగాల్లో ముగ్గురిని నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం ప్రకటన విడుదల చేసింది. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వీరిని నియమించినట్లు పేర్కొంది. మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా సయ్యద్ అబ్దుల్ ఖాదర్, సంయుక్త కార్యదర్శిగా షేక్ జానీబాషా, విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా దుగ్గిరెడ్డి నారాయణరెడ్డిని నియమించినట్లు తెలిపింది.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్థంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 25431

ఒంగోలు డివిజన్

90102 24456 90103 57744
90102 02762 90102 02856

Office mail : sakshiongads@gmail.com

న్యూ ఇండియన్ క్రాఫ్ట్ షాపింగ్ ఎక్స్‌పో - 2023

20-02-2024 నుండి 31-03-2024 వరకు
ఉదయం 10.30 నుండి రాత్రి 9.30 వరకు

EXHIBITION CUM SALE

మొదలగునవి దేశం నలుమూలల నుండి ప్రత్యేకమైనవి ఇక్కడ లభించును

All Credit/Debit Card Accepted | Paytm | CRAFTS FROM ALL INDIAN STATES AVAILABLE | FREE ENTRY & PARKING

Exhibition-cum-Sale of Over 10,000 Varieties of Handlooms & Handicrafts from all over the Country

VENUE : పాత కూరగాయల మార్కెట్, మస్తాన్ దర్గా దగ్గర, చర్చి ఎదురుగా, ఒంగోలు (A.P.) - 523001